06ATP27_06ATP27.qxd 18-10-2025 PM 11:05 Page 1



## తెదేపా కార్యకర్తకి రూ.5లక్షల ప్రమాదబీమా...



మృతుడి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు తెదేపా కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారునరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతోపార్టీ తరఫున ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును మృతుడు భార్య లక్ష్మి కి తెదేపా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ చెక్కును అందజేశారు.

## మద్యాన్ని స్కాన్ చేసి అమ్మకాలు నిర్వహించకపోతే కఠిన చర్యలు ఎక్సైజ్ డిసి నాగమద్దయ్య

**పెనుకొండ అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మద్యం దుకాణాలలో అమ్మకాలను పరిశీలిస్తున్న ఎక్సైజ్ డిసి నాగ ముద్దయ్య

మద్యం దుకాణాలలో ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా అమ్మకాలు నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ డిసి నాగ ముద్దయ్య హెచ్చరించారు. శనివారం పలు మద్యం దుకాణాలలో మద్యం అమ్మకాల తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీఎక్సైజ్ సురక్షయాప్ద్వారానే అమ్మకాలు నిర్వహించాలని అధికారులకు గుత్తి దారులకు సూచించారు అలాగే ఏపీ ఎక్సైజ్ సురచ్ఛ యాప్‌ను ఎలా డౌన్లోడ్చేయించి ఎలాస్కాన్చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అనంతపురం ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ శ్రీరామ్,పెనుకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సృజన్‌బాబు, ఎస్సైలురాజశేఖర్,రాముడు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

**బత్తలపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న ఉపసర్పంచ్ కోటి గోపీనాథ్

పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేసినట్లు బత్తల పల్లి మేజర్ పంచా యతీ ఉప సర్పం చ్ కోటి గోపీనాథ్, పంచాయతీ కార్య దర్శి నారాయణ స్వామిలు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పంచాయతీ కార్యాలయం నందు పారిశుద్ధం కార్మికులకు బత్తలపల్లి ఉపసర్పంచ్ కోటి గోపీనాథ్, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండా వాన తేడా లేకుండా వీధులలో చెత్త తొలగించడం డ్రైనేజీలలో మురుగునీరు తొలగిస్తూ అహర్నిశలు పరిశుభ్రతను పెంచడానికి కృషిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని కొనియాడారు. దీపావళి పర్వదిన సందర్భంగా అన్ని వర్గాల ప్రజల ఇళ్లల్లో దీపపు కాంతులు వెలుగు నిచ్చినట్లే పారిశుద్ధ్య కార్మికుల జీవితాలలో కూడా వెలుగులు నింపడానికి దుస్తులను అందజేసినట్లు వారు పేర్కొన్నారు.మేజర్ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ దుస్తులను అందజేసినట్లు తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం



స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ర్యాలీ

**బత్తలపల్లి,అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఇంటింటా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని జడ్పిటిసి కోటి సుధా ఎంపీడీవో నరసింహనాయు డులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు.విద్యార్థులతో కలసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జడ్పిటిసి కోటి సుధా,ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తే మానవాళికి అవసరమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. చెట్లు అంతరించడం వల్ల గాలిని కృత్రిమంగా ఆస్వాదిస్తున్నామని, ముఖ్యంగా వర్షాలు కూడా విరివిగా కురవడం లేదన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అప్పుడే స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. మొక్కలు లేకపోతే స్వచ్ఛమైన గాలి లభించక వాతావరణం కలుషితం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, పంచాయతీ కార్యదర్శులు నారాయణస్వామి, ముత్యాలనాయుడు, పారిశుద్ధ్య కార్మికులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మురికినీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోండి.



రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమీషనర్, టీడీపీ నాయకులు

**ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త**

పట్టణంలోని 25వ వార్డులోగల హమాలీ కాలనీలో రోడ్డుపై మురికినీటితో వర్షపు నీరు ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో కాలువకు కొందరు గునాదులు అడ్డంగా నిర్మించడంతో మురికినీరు. వర్షపు నీరంత ఇళ్లలోకి పోవడంతో పాటు వీధుల్లోనిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన వెదజల్లడంతో రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. సమస్యను ఆ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో శనివారం మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ టౌన్ ప్లానింగ్ అధికారి అలివేలమ్మ, డీఈ వీరేశ్ లు పరిశీలించారు. మురికినీరు ఇళ్లల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అదికారిణికి ఆదేశించారు.

## హిందూ మహాగణపతి కమిటీ సభ్యులకు ఘన సన్మానం

**అమరాపురం అక్టోబర్ 18 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం పట్టణ హిందూ మహాగణపతి కమిటీ సభ్యులను మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి బాలాజీ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఘనంగా సన్మానం చేశారు. ముఖ్యంగా బాద్రపద మాసంలో అమరాపురం పట్టణం నందు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడ లేని విధంగా వైభవంగా వినాయకుని మంటపం ఏర్పాటుతోపాటు అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ అభినందించారు. అదేవిధంగా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని భవిష్యత్తులో కూడా ఇలానే జరుపుకొని పోవాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానం చేశారు.

## తహసిల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం దృశ్యం

**అమరాపురం అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో భాగంగా సీనియర్ అసిస్టెంట్ రజతకుమరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణంలో శుభ్రం చేయడంతో పాటు ప్రతి శనివారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆర్ ఐ విన్సెంట్ పాల్ పేర్కొన్నారు. అదేవిధంగా అమరాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఇంచార్జ్ ఎంపీడీవో విశ్వేశ్వర ఆరాధ్య ఈవో ఆర్ డి సుధాకర్ లా ఆధ్వర్యంలో జరిగింది.

## పాఠశాలలో కిచెన్ గార్డెన్ పరిశీలన

**వజ్రకరూరు అక్టోబర్ 18 ప్రభాతవార్త**



కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ2 తిమ్మప్ప

మండలంలోని రాగులపాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని కిచెన్ గార్డెన్ ను శనివారం పరిశీలించారు. విద్యార్థులకు రసాయనాలను వాడకుండా సేంద్రీయ పద్ధతిలో సాగుచేసే ఆకుకూరలతో పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా వీటిని సాగుచేయిస్తున్నమన్నారు. దీంతో విద్యార్థులకు వ్యవసాయం పై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో కలియతిరి గారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

## విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

**పుట్టపర్తి రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి దానిని మీరు పాఠశాలలో చదివినంత కాలం సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయనకోరారు. అంతేకాక గ్రామాల్లో, మీనివాసాల్లో, పాఠశాలలో శుభ్రత పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు ఉపాధి హామీ ఏపీఓ వరప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

**ధర్మవరం రూరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త**

ఇంటింటా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఆర్డీవో మహేష్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన ఏలుకుంట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలనునాటారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞచేయించారు. విద్యార్థుతో కలసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి గ్రామస్తులతో అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు.విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తే మానవాళికి అవసరమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. చెట్లు అంతరించడం వల్ల గాలిని కృత్రిమంగా ఆస్వాదిస్తున్నామని, ముఖ్యంగా వర్షాలు కూడా విరివిగా కురవడం లేదన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అప్పుడే స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. అలాగేఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. అలాగే, పీఎం సూర్యా గృహ సౌర పథకం గురించి వివరాలు ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి మనోహర్ డిప్యూటీ ఎంపీడీవో వెంకట చౌదరి ఏపీఓ సుధాకర్ టి ఏ భాస్కర్ రెడ్డి తెదేపా నాయకులు రామ్మోహన్ నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ పురుషోత్తం తెదేపా నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ మహబూబ్ సుభాహానీ నిషాన్ ఉరుసు

**గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



గంధోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి ఆర్ఎస్‌లోని నాలగడ్డ వీధిలో వెలసిన హజరత్ మహబూబ్ సుభాహాని ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షంషీర్ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. దర్గా నుండి మెయిన్ బజార్ పత్తికొండ రోడ్డు సర్కిల్ శుద్ధ ఫ్యాక్టరీ ఏరియా కర్నూల్ రోడ్డు మీదుగా దర్గా వరకు స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గా కమిటీ ఆధ్వర్యంలో బెంగళూరు, ఢిల్లీ వారిచే రాత్రి గొప్ప ఖవాలీ పోటీలు నిర్వహించారు. ఆదివారం జియారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్‌ను తనిఖీ చేసిన ఏడిఆర్ఎం



రైల్వే ఇనిస్టిట్యూట్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్ ను శనివారం గుంతకల్లు డివిజన్ ఏడిఆర్ఎం సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే కార్మికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెన్నిస్‌కోర్టు, జిమ్ములను తనిఖీ చేశారు. అనంతరం ఏడిఆర్ఎం టెన్నిస్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టెన్నిస్ ఆడారు, అనంతరం గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఓఎం పూర్ణచంద్ర, డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఈ రమేష్, ఏడిఎంఈ అశోక్‌గౌడ్, రైల్వే మజ్దూర్ యూనియన్ ఏడిఎస్ నారాయణ, రైల్వే ఇనిస్టిట్యూట్ సెక్రటరీ నాయబ్ రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏడీఈ నాగేంద్ర

**గుంతకల్లు, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పై శనివారం సోలార్ వెండర్స్, విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులకు ఆలూరు రోడ్డులోని ఏడిఈ కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వాలు తెచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు ఎంతో ఉపయోగకరంగా వున్నాయన్నారు. సోలార్ ప్యానల్స్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ ప్రస్తుతం 5 శాతానికి కుదించడం అభినందనీయమన్నారు. తగ్గిన జీఎస్టీ పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనమన్నారు. తగ్గిన శ్లాబులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి1, డి2, రూరల్, గుత్తి ఏఈలు ప్రసన్నకుమార్, రఘు, అబ్దుల్ మన్నన్, షఫీ, ఏఏఓ యుగంధర్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పది రోజులుగా ఆ గ్రామంలో తాగునీటి సమస్య

**రొళ్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



మోటార్ లు పైపులు పైకి లాగేసిన దృశ్యం

మండలంలోని దాసప్పాపాళ్యం గ్రామంలో పది రోజులుగా తాగునీటి సమస్య నేల్కొన్నట్లు గ్రామ ప్రజలు పేర్కొన్నారు. గ్రామంలో రెండు బోర్ లు చెడిపోయిన కారణంగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో రెండు వందలకు పైగా ఇళ్లు ఉన్నాయి. ఆ గ్రామానికి రెండు బోర్ బావులు ప్రజల దాహర్తి తీర్చేవి ఉన్నా ఫలంగా రెండు బోర్ బావులు మారమ్మత్తు రావడంతో రెండింటి మోటార్ లు పైపులు పైకి లాగేసి పది రోజులైనా మారమ్మత్తు చేయించి మోటర్ లు అమర్చకపోవడంతో తాము నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలోమీటర్ల దూరం లోని వ్యవసాయపు బోర్ బావులను ఆశ్రయించి తాగునీటిని తెచ్చుకోంటుమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తమ బాధలను గుర్తించి అధికారులు బోర్ బావులకు మోటర్ లు అమర్చి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గుండుమల పాఠశాలలో హరిత దీపావళి సంబరాలు

### పర్యావరణం బాగుంటేనే అందరం బాగుంటాం ప్రధానోపాధ్యాయురాలు సుకన్య

**మడకశిర అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



హరిత దీపావళి జరుపుతున్న దృశ్యం

పర్యావరణం బాగుంటేనే అందరం బాగుంటాం, ప్రకృతి కన్నెర్రజేస్తే మానవ మనుగడే ప్రశ్నార్థకం, ప్రకృతికి మేలు చేయకపోయినా కనీసం చెడు చేయకుండా ఉండాలని, టపాసులు కాలిస్తే ఏమవుతుందిలే అనుకోవద్దు మార్పునకు నాంది ఒక్కరితోనే మొదలవుతుందని, హరిత దీపావళికి జై కొడదాం అంటూ గుండుమల ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు విద్యార్థుల నడుమ హరిత దీపావళి వేడుకలను ప్రధానోపాధ్యాయురాలు సుకన్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మడకశిర మండలం గుండుమల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి హరిత దీపావళి సంబరాలు జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుకన్య దీపావళి వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ హరిత దీపావళి అనేది పర్యావరణహిత పద్దతులలో పండుగను జరుపుకోవడాన్ని సూచిస్తుందన్నారు. ఈ పండుగ సంబరాల్లో టపాసులు వినియోగాన్ని తగ్గించి దీపాల వాడకాన్ని ప్రోత్సహించడం, ఎలక్ట్రికల్ లైటులకు బదులుగా సోలార్ లేదా ఎల్ఇడి లైట్లను ఉపయోగించడం, రంగులద్దిన టపాసులు కాకుండా సహజ సిద్ధమైన రంగులలో రంగోలీలు వేయడం వంటి పద్ధతులను అవలంబించాలని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్జిసి కోఆర్డినేటర్ చంద్రమోహన్ రెడ్డి, క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రం చేసిన ఎంఈఓ

**అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**



విద్యార్థులతో కలిసి చెత్తా, చెదారం ఏరుతున్న ఎంఈఓ

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ ప్రైమరీ ఇనగలూరు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు ర్యాలీలో పాల్గొనడంతోపాటు, విద్యార్థలతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. పాఠశాల చుట్టుపక్కల ఉన్న చెత్తా చెదారాన్ని విద్యార్థులతో కలిసి ఎత్తివేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్‌రెడ్డి, టీచర్ మంజునాథ్, కమలమ్మ, అనూష, నాగవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో విద్యార్థులు, ఎంఈఓ, టీచర్లు కలిసి శుభ్రం చేశారు.

## పెద్ద కొడుకులా అండగా ఉంటామని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం

### - సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు - నియోజకవర్గంలోని 63 మంది లబ్దిదారులకు రూ.37.37 లక్షల చెక్కుల పంపిణీ



సీఎంఆర్ చెక్కుల పంపిణీ అనంతరం లబ్దిదారులతో టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృశ్యాలు



**ఉరవకొండ, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు ఏ అవసరమొచ్చినా, కష్టం కలిగినా ఆ కుటుంబానికి పెద్ద కొడుకులా అండగా ఉంటామని ఇచ్చిన మాటకు తాము కట్టుబడి ఉన్నామని టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌లోగల తన స్వగృహంలో శనివారం ఆయన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు మంజూరైన 37,37,355 రూపాయలు విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ సాయం వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ మండలంలోని 23 మంది లబ్దిదారులకు, వజ్రకరూరు మండలంలోని ఆరుగురు లబ్దిదారులకు, విడపనకల్లు మండలంలోని 13 మంది లబ్దిదారులకు, బెలుగుప్ప మండలంలోని ఎనిమిది మంది లబ్దిదారులకు, కూడేరు మండలంలోని 13 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై విద్యార్థుల సైకిల్ ర్యాలీ



మానవ హారం ఏర్పడిన దృశ్యం

**అగళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా అగళి ఉన్నత పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి బస్టాండ్ ప్రాంతం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ ఉద్దేశ్యం, ద్విచక్ర వాహనాలు, కార్లు ఇలాంటివి వాడకుండా అలా వాహనాలను వాడితే కాలుష్యం ఏర్పడుతుందని, సైకిల్ ద్వారా ప్రయాణం చేస్తే ఎలాంటి కాలుష్యం లేకుండా స్వచ్ఛగాలి పీల్చుకోవచ్చని దీని ఉద్దేశ్యం అన్నారు తహశీల్దారు సుబ్బారావు. అగళి బస్టాండ్ ప్రాంతంలో మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం అగళి ఐకెపి కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, తహశీల్దారు సుబ్బారావు, కార్యదర్శి రంగనాథ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శిల్పా కెంచు యాదవ్, ఈఓఆర్డి పద్మ, సర్పంచు లక్ష్మమ్మ, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, రీసోర్స కోఆర్డినేటర్ వెంకటేష్‌బాబు, డిజిటల్ అసిస్టెంట్ ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక





యుటిఎఫ్ నూతన కార్యవర్గం సభ్యులు

**డి.హిరెహాళ్ అక్టోబరు 18 ప్రభాతవార్త**

యుటిఎఫ్ నూతన కార్యవర్గం సభ్యులను ఎన్నుకున్నట్లు ఆ శాఖ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు శనివారం తెలిపారు. డి.హిరెహాళ్ మండల యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు నూతన కార్యవర్గ ఎంపిక చేసినట్లు ఆయన చెప్పారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులు మోహన్ బాబు అధ్యక్షతన నిర్వహించిన నూతన కమిటీ ఎంపిక సమావేశం కు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి రవికుమార్ హాజరైన ప్రధాన కార్యదర్శి నిర్వాహణలో నూతన కమిటీకి ఎన్నికల జరిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల గౌరవ అధ్యక్షులు తొండే హనుమంతప్ప మండల సీనియర్ నాయకులు వెంకోబరావు మండల కమిటీ నాయకులు ఉపాధ్యాయులు హాజరు కాగా ఈ సమావేశంలో యుటిఎఫ్ సంఘం భావజాలం మెచ్చి ఇతర సంఘాల్లో పనిచేయుచున్న కొంతమంది ముఖ్య నాయకులు అయ్యన్న, ఈరాలప్ప తదితరులు యుటిఎఫ్ మండల కమిటీ లోకి చేరినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి యుటిఎఫ్ సహాధ్యక్షురాలు ఎ.కుసుమావతి, సహాధ్యక్షులు జి. ఎస్. హనుమంతప్ప, కోశాధికారి వన్నూరప్ప, మండల కార్యదర్శులు శశిధర్, అరుణ్ కుమార్, తెలుగు భాష ఉపద్యాయులు ఉరుకుందప్ప, ఎస్.జి. టి. కన్నడ ఉపాధ్యాయుడు పొంపాపతి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి రవికుమార్ వ్యవహరించగా యుటిఎఫ్ నూతన మండలకమిటీ కార్యదర్శిలుగా అరుణ్ కుమార్, హుస్సేన్, కె.నాగరాజు, కె.ఆర్.సునీత, శ్రీనాథ్, కరిష్మా, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.వన్నూరప్ప, ఆడిట్ కమిటీ సభ్యులు వీరేష్, సురేష్, నాగరాజు లను ఎన్నుకున్నట్టు ఆయన చెప్పారు.

## సురేంద్ర సతీమణి పార్థివ దేహానికి... నిమ్మల నివాళులు

**గోరంట్ల అక్టోబర్ 18 ప్రభాత వార్త**



నివాళులు అర్పిస్తున్న నిమ్మల కిష్టప్ప.

గోరంట్ల ఆంధ్రజ్యోతి విలేకరి సురేంద్ర నాథ్ భార్య శోభా అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకునీ వారి నివాసంకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప నివాళులు అర్పించారు,వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు, అలాగే సెల్ పాయింట్ నరేంద్ర తండ్రి మృతి చెందగా వెళ్ళి నివాళులు అర్పించారు, అలాగే గోరంట్ల మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం,మాజీ స్టోర్ డీలర్ రామ్మోహన్, కర్ణ, సోముశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యానికేతన్ లో కన్నులపండుగవగా దీపావళివేడుకలు

ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త


కాకతీయ విద్యానికేతన్ లో దీపావళివేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్లో శనివారం కన్నుల పండవగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, రంగులరంగుల ముగ్గులతో రకరకాల పుష్పాలతో అలంకరించి పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా మార్చారన్నారు. దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమ 0లో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశడ్డి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించాలి

### జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బషీర్

ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త


ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న చేస్తున్న జేవీవీనాయకులు

ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి, ప్రతీ అంశాన్ని పరిశీలనాత్మకంగా, హేతుబద్ధంగా చూడాలని జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. స్థానిక గణేశ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జ్ హెచ్ఎం లక్ష్మయ్య అధ్యక్షతన చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన డాక్టర్ బషీర్ మాట్లాడుతూ..మనచుట్టు ఉన్న పరిసరాల నుంచి ప్రకృతి నేర్చుకోవాలన్నారు. చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సైన్స్ లేనిదే ఈ భూమిమీద మానవుని మనుగడ సాధ్యం కాదన్నారు. అనంతరం జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ఆదిశేషు మాట్లాడుతూ... శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందినప్పటికీ చేతబడి అమాయకులను చంపేస్తు న్నారంటే దానికి కారణం మూఢనమ్మకాలేనన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేశ్,ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, రామకృష్ణ, హనుమంతు, రామ్మోహన్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ముచేయకండి

ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త


కోలాటం, నృత్యం ఆడుతున్న డిగ్రీ కళాశాల విద్యార్థినిలు

తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్నీ వమ్ముచేయకుండా బాగా చదువుకుని మంచి ఉత్తీర్ణత సాదించాలని పద్మావతి మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం ద్వితీయ, తృతియసంవత్సరం విద్యార్థినిలు మొదటి సం వత్సరం విద్యార్థినిలకు ప్రెసర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థిని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బయన్న, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలునాటి బాధ్యతగా సంరక్షించాలి

ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త



మొక్కలను నాటుతున్న కూటమినాయకులు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం 25వ వార్డులోని వాల్మీకి సర్కిల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ సాయికృష్ణ, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు, 25వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడులు మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోభాగంగా ప్రతి మూడవశనివారం ప్రతిగ్రామం. ప్రతి మున్సిపాలిటీలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ధర్మవరాన్ని గ్రీన్ ధర్మవరంగా తీర్చిదిద్దాలని సంకల్పం చేసుకుంటున్నామన్నారు. ప్రతి వ్యక్తి కూడా పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం వల్ల మన ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి అలివేలమ్మ, డీఈ వీరేశ్, టీడీపీనాయకులు, మాధవరెడ్డి, చీమల రామాంజి, చీమల సూరి, క్లస్టర్ రామాంజి, గడ్డంసూరి,అంకన్న, భీమా, రవి,పెద్దనరసింహులు, జనసేన నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యాంకుమార్, డిష్ రాజు, పూలకుంట మహేష్,పాల్గొన్నారు.

## నేడు అమరాపురంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్

అమరాపురం అక్టోబర్ 18 ప్రభాత వార్త


మండల కన్వీనర్ దృశ్యం

పైకప్పు అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మరియు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప,పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి వీరి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అమరాపురం నందు వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఆదివారం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ త్రీలోక్నాథ్ తెలిపారు. అదేవిధంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని రాష్ట్రస్థాయి నాయకులు, నియోజకవర్గ మరియు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు. మండల కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఎంపీపీ ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కన్వీనర్లు పంచాయతీ ఇన్చార్జులు కమిటీ సభ్యులు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రజల ఆరోగ్యానికి భరోసాగా రాష్ట్రప్రభుత్వం

### 25 మందికి రూ.22.41లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మవరంటౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త


సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న పరిటాలశ్రీరామ్

ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉందని, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేది టీడీపీ మాత్రమేనని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో ధర్మవరం నియోజకవర్గంలోని 25 మంది లబ్దిదారులకు రూ. 22.41లక్షల చెక్కులను పరిటాలశ్రీరామ్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, పరిటాలశ్రీరామ్ లకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిటాలశ్రీరామ్ మాట్లాడుతూ...దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలను మరింత విస్తృతం చేస్తు న్నారన్నారు. అనుకోని పరిస్థితులలో ఎన్టీఆర్ వైద్యసేవలందక ప్రైవేటు ఆస్పత్రిలలో చికిత్స పొందుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, చింతలపల్లి మహేష్ చౌదరి,పరిశేసుధాకర్, పురుషోత్తంగౌడ్, రాళ్లపల్లిషరీప్, విజయ్ సారధి, గొట్లూరుశీన, బీరే శ్రీనివాసులు, పోతుకుంటరవి పాల్గొన్నారు.

## గుత్తి రైల్వే డీజిల్ ఎలక్ట్రికల్ షెడ్ తనిఖీ

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


డీజిల్ షెడ్ తనిఖీ చేస్తున్న దృశ్యం

గుత్తి డీజల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ను శనివారం పిసిఈఈ మోహన్మీనా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యాప్ టెక్ ఇంజన్ల పనితీరును జి 9 ఎలక్ట్రికల్ ఇంజన్ల పనితీరును పిఫోర్జి ఫోర్ ఇంజన్ల పనితీరును పరిశీలించారు. స్థానిక అధికారులు సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. షెడ్డు డెవలప్మెంట్ ప్లాన్ గురించి స్థానిక సీనియర్ డిఎంఈ రమేష్ ఆయనకు వివరించారు. అనంతరం ఆయన ప్లాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంటకల్లు డిఈఈ నాగేశ్వరావు, ఏడిఎంఈ అశోక్గౌడ, సుంకన్న, ఎస్ఎసి జనరల్ గోవిందరాజులు, శ్రీనివాసరావు, కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే ప్రజారోగ్యం

గుత్తి, అక్టోబర్ 18 ప్రభాతవార్త


మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కల పెంపకంతోనే ప్రజారోగ్యం సాధ్యమని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా పేర్కొన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా గుత్తి పట్టణంలో శనివారం స్వర్ణ అంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ జబ్బార్మియా ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్ఛమైన గాలి కోసం గుత్తి ఆర్ఎస్ సుందరయ్య కాలనీ నుండి కేంద్రీయ విద్యాలయం వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా దాదాపు 100 మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి పరిరక్షణకు పాటుపడాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఈ హేమచంద్రకుమార్, మేనేజర్ రాంబాబు , శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్బాషా, ఆర్ఓ సతీష్, కమలాకర్, ఏఈ గోవిందప్ప, మెప్మా సిఓ చంద్రశేఖర్, హెల్త్ అసిస్టెంట్ నెట్టికళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై గళం విప్పిన దళిత సంఘాలు

### అధికారులు హామీ ఇవ్వడంతో విరమించిన ధర్నా

గుమ్మఘట్ట అక్టోబర్ 18 ప్రభాతవార్త


తహాశీల్దార్, ఎంపిడిఓ కు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం


మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన దళిత సంఘాల నాయకులు,దళితులు

మండలం పరిధిలోని ఉన్నటువంటి గ్రామాలలో నెలకొన్న దళితుల సమస్యలపై శనివారం దళిత సంఘాల నాయకులు మండల కేంద్రంలోని ధర్నా చేపట్టారు బస్టాండ్ నుంచి తహాశీల్దార్ కార్యాలయం వద్ద కు ర్యాలీ గా చేరివచ్చి తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి చేశారు గ్రామాలలో దళితులకు అన్యాయం జరుగుతుందని సంఘాలు నాయకులు గళం విప్పారు ఆయా గ్రామాలలోనుంచి తరలివచ్చిన దళితప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సమస్యలను వెళ్ళబోసుకున్నారు గ్రామాలలోని నెలకొంటున్నటువంటి సమస్యలు భూ సమస్యలతో సతమతమోతున్నారని ఆఫీసులు చుట్టూ అధికారులు చుట్టూ తిప్పుకుంటూ దళితులను ఇబ్బందులుకు గురిచేస్తున్నారని గ్రామాలలో డ్రైనేజీ, మురికి కాలువలు, రోడ్లు,విధి ద్వీపాలు, విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధం, విద్యుత్ స్తంభాలు, వివిధ రకాల సమస్యలతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు తహాశీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ జయరాములు, ఎస్సై ఈశ్వరయ్య స్పందించి దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దళిత సంఘాల నాయకులు దళిత ప్రజలు ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రజాక్ వలి ఎంపిడిఓ జయరాములు ఎస్సై ఈశ్వరయ్య ఎం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్, గుమ్మఘట్ట ఇంచార్జీ సతీష్ , లీలీశి నియోజకవర్గ ఇన్చార్జ్ గలగల శ్రీను, లీలిశిలీ నియోజకవర్గ ఇన్చార్జ్ కలుగోడు హనుమంతు, లీలీశి నియోజకవర్గ కో ఇంచార్జ్ కలుగోడు రాము , లీలిశిలీ నియోజకవర్గం కోఇంచార్జ్ సవారప్ప, గుమ్మగట్ట మండల గౌరవ అధ్యక్షులు తీదీ.రాజ , మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి లోకేష్ ,మండల నాయకులు కె.పి.దొడ్డి శ్రీనివాసులు డి హీరేహాల్ మండల అధ్యక్షుడు మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాజురకల్లు సురేష్ , రాయదుర్గం మండల అధ్యక్షుడు కంచనపల్లి అంజి ,నియోజకవర్గ నాయకులు మహేష్, శ్రీరాములు దీ హిరేహాల్ మండల నాయకులు నందేశ్,కృష్ణ,గంగాదర్,రుద్ర, ఉమేష్.,గాదిలింగప్ప, శ్రీకాంత్, కోనాపురం రంజిత, రామదాసు,కలుగోడు ఈశ్వరప్ప,మల్లికార్జున, తిప్పే స్వామి, మధుసూదన.,తిప్పేసి, .వన్నూరు స్వామి,మహిళలు దుర్గమ్మ, లక్ష్మి, ఈశ్వరమ్మ, రామక్క, గంగమ్మ, గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కూలీలు ఈకేవైసి చేయించుకోండి -ఎపిఓ జగదీష్

గుడిబండ అక్టోబర్ 18 ప్రభాతవార్త


ఎపిఓ జగదీష్

మండలంలో ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు తప్పకుండా ఈకేవైసి చేయించుకోవాలని ఎపిఓ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జాబ్ కార్డ్ లో నమోదు అయిన ప్రతి ఒక్క వేతనదారులు గ్రామపంచాయతీకి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్ ను సంప్రదించి జాబ్ కార్డ్ లో ఉన్న వారు ఈ కేవైసీ చేసుకోవాలని, ఈకేవైసి పూర్తి చేసుకున్న వారు మాత్రమే ఉపాధి హామీ పథకం పనిచేయడానికి అవకాశం ఉంటుందని, ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులలో లబ్ధి పొందడానికి వీలుంటుందని లేనిపక్షంలో జాబ్ కార్డు రద్దుచేయడం జరుగుతుందని కావున ఉపాధి హామీ పథకం కూలీలు ఈకేవైసి చేయించుకోవాలని కోరారు.

## మండల గ్రామాల కమీటిల కార్యక్రమానికి ఆహ్వానం

గుమ్మఘట్ట అక్టోబర్ 18 ప్రభాతవార్త


మండల కన్వీనర్ లక్ష్మికాంతరెడ్డి

రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల నేడు మధ్యాహ్నం 2.00 గంటలకు రాయదుర్గం మెట్టు గోవిందరెడ్డి క్యాంప్ కార్యాలయం నందు అన్ని మండలాల గ్రామ కమిటీల ఏర్పాటు గురించి సమావేశం జరుగుతుంది. కావున కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి రెడ్డి ,వజ్ర భాస్కర్ రెడ్డి , మోహన్ రెడ్డి రానైయుండగా ఎంపిపి, వైస్ ఎంపిపి, ఎంపిటిసిలు గ్రామాల సర్పంచులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మండల కన్వీనర్ గౌని లక్ష్మీ కాంతరెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గుమ్మఘట్ట మండల అధ్యక్షులు పిలుపునిచ్చారు

## ఇంటింటా చెట్టు పెంచుదాం ఊరంతా శుభ్రంగా ఉంచుదాం

### స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రాలో జిల్లా డిపిఓ సమత పిలుపు

### పులేరు లో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

గోరంట్ల అక్టోబర్ 18 ప్రభాత వార్త


డిపిఓను సన్మానిస్తున్న నాయకులు.


మొక్కలు నాటుతున్న నాయకులు.

గోరంట్ల మండలంలోని పులేరు గ్రామపంచాయతీ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ సమత హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సైకిల్ ర్యాలీ నిర్వహించి స్వచంద్రస్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం పాఠశాల ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీధర్, జయరాములు, శ్రీనివాసులు,మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, స్థానిక నాయకులు మర్రెడ్డిపల్లి నరసింహులు, కొత్త బోయినపల్లి వెంకట రామప్ప, డీలర్ గంగాధర్, డిష్ శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి మరియు కూటమి నాయకులందరూ డివైఈవో పాఠశాల ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకుడు జయరాం రెడ్డి ని పరామర్శించిన మండల నాయకులు


కనేకల్లు అక్టోబర్ 18 ప్రభాతవార్త


జయరాంరెడ్డిని పరామర్శించిన వైసీపీ నాయకులు

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్ కలేకుర్తి జయరాం రెడ్డి హార్ట్ ఆపరేషన్ చేయించుకొన్న సందర్భంగా సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకొన్న కనేకల్ మండల నాయకులు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఆర్కే బద్రి నారాయణ కో ఆప్షన్ నెంబర్ చిన్న సర్మాస్ ,వార్డ్ మెంబర్ చిక్కన్న,కలేకూర్తి సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ కురుబ లోకేష్ మాజీ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, వైయస్సార్ నాయకులు పరామర్శించారు. జయరాం రెడ్డి స్వగృహానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని డాక్టర్లు సూచించిన సూచనలు మేరకు పాటించి త్వరగా కోలుకోవాలని తెలిపారు.

## స్వయం సహాయక బృందాల బలోపేతమే లక్ష్యం

రొళ్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త:


ముఖ్య అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

గ్రామైక్య సంఘాలు సాధారణంగా మహిళా స్వయం సహాయక బృందాలను బలోపేతం చేయడానికి ఆర్థిక,సామాజిక అభివృద్ధికి ఈవార్షిక మహాసభలు తోడ్పడటానికి కృషి చేస్తాయని ఏపీ.ఎం నాగరాజ్ అన్నారు. శనివారం రొళ్ల మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవనంలో శ్రీ నరసింహ స్వామి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘాల లీడర్లు ఆనిమేటర్ల ఆధ్వర్యంలో 21 ఒకటవ వార్షిక మహాసభలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులు సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, రాష్ట్ర ఏపీ ఐఏసీ డైరెక్టర్ రామకృష్ణ , మండల కన్వీనర్ ఈరన్న, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, యూనిట్ ఇంచార్జ్ మీసేవ వెంకటేష్ హాజరు ఆయ్యారు. ఈ సందర్భంగా వారిని సంఘాల యానిమేటర్లు లీడర్లు శాలువకు ఘనంగా సన్మానించారు. అనంతరం గత సంవత్సరంలో సాధించిన ప్రగతిని సమీక్షించి రాబోయే లక్ష్యాలకు దిశ నిర్దేశం చేశారు. మహిళలకు కొత్త జీవనోపాధి అవకాశాలను కల్పించడం, ఆదాయాన్ని పెంచే మార్గాలను సభ్యులతో చర్చించారు. వివిధ నైపుణ్య శిక్షణలపై అవగాహన కల్పించారు. సంఘాల అభివృద్ధికి కృషి చేసిన వారిని సన్మానించారు. అనంతరం ఎక్సెల్ ప్లాన్ లో భాగంగా మన డబ్బులు మన లెక్కలు మన డబ్బులు అనే కార్యక్రమంపై సంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రభుత్వం తరఫున సంఘాల సభ్యులకు ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు మహిళా సంఘాల సభ్యులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు భీమరాజ్, రంగప్ప, అకౌంటెంట్ మంజమ్మ, గ్రామీక సంఘాల లీడర్లు యానిమేటర్లు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా టపాకాయలు విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ అక్టోబర్ 18 ప్రభాతవార్త


ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

మండలంలో దీపావళి సందర్భంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా టపాకాయలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని టపాకాయల విక్రయదారులు ప్రమాదాలకు తావు లేకుండా సరైన భద్రత ప్రమాణాలు పాటిస్తూ టపాకాయలు విక్రయించాలని ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటించాలన్నారు. దీపావళి సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని టపాకాయలను విక్రయిస్తున్న వారు కేటాయించిన ప్రదేశాల్లో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని, నీరు ఇసుక తదితర అగ్నిమాపక సామాగ్రి తో పాటు ప్రభుత్వ అనుమతులు పొందిన లైసెన్స్ పత్రాలను తప్పనిసరిగా దుకాణాలలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే మండలంలోని ప్రజలు దీపావళి పర్వదినాన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా పోలీస్ అధికారులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారుల సమన్వయంతో భద్రత ఏర్పాట్లు చేసామని ప్రజలు సహకరించాలని, ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

గుమ్మఘట్ట అక్టోబర్ 18 ప్రభాతవార్త


అధికారులు, నాయకులు మొక్కలు నాటుతున్న దృశ్యం

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపిడిఓ జయరాములు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బిటిపి గ్రామంలో కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలనునాటారు. అనంతరం విద్యార్థులకు స్వచ్ఛమైన గాలి అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థుతో కలసి కెజిబివి స్కూల్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమానికి ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తే మానవాళికి అవసరమైన ఆక్సిజన్ లభిస్తుందన్నారు. చెట్లు అంతరించడం వల్ల గాలిని కృత్రిమంగా ఆస్వాదిస్తున్నామని, ముఖ్యంగా వర్షాలు కూడా విరివిగా కురవడం లేదన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అప్పుడే స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాములు , ప్రిన్సిపాల్ షబానా బేగం,ఏపిఓ సూరేష్, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ, ఉపాధ్యాయులు , టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన ట్యాక్స్ లపై...పల్లెల్లో ప్రచారం

### కమ్మవారి పల్లి లో సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం

గోరంట్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త


పల్లెల ప్రచారంలో నాయకులు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం శనివారం టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల మండలం లోని కమ్మవారిపల్లి గ్రామంలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో అధికారులు మరియు టీడీపీ మండల నాయకులు నరేంద్ర రాయల్,పచ్చ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్,ఉత్తమ రెడ్డి,వెంకటేష్,పట్టాభి రామయ్య, కొసిరెడ్డి పల్లి రాజారెడ్డి,ప్రతాప్ నాయుడు, రోహిత్,శ్రీనివాసులుతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యను మెరుగుపరుచుకోండి భవిష్యత్తుకు బాటలు వేయండి

### మంత్రి ఆదేశాలతో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు డైరీలు పంపిణీ

గోరంట్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త



డైరీలు పంపిణీ చేస్తున్న నాయకులు.


పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులు

గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు స్కూల్ డైరీ పుస్తకాలు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబెర్ దేవాంగం నాగరాజు, గిరిధర్ గౌడ్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ మండల కన్వీనర్ సంతోష్, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, మాజీ వార్డ్ మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు, చాకలి రామచంద్ర, వేణు రాయల్, కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, కురుబ మల్లికార్జున,గంగిరెడ్డి యాదవ్, రోహిత్, మైనారిటీ యువ నాయకులు కలీం ఖాన్, వాల్మీకి సోమశేఖర్,గంగంపల్లి సుబహాన్, బూత్ కోకన్వీనర్ యూసుఫ్, స్టోర్ డీలర్ రమేష్,,కురుమాల నరేంద్ర తో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

